www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -189 శనివారం11 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు చెక్

రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల

సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్**అక్టోబర్: 10 ప్రజావినికిడి**

సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు

మిగతా 2లో.

వెనిజులా పోరాటయోధురాలు మచాడో కు

## నోబెల్ శాంతి పురస్కారం

నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

తమ పోరాటానికి దన్నుగా నిలబడ్డందుకు కృతజ్ఞతలు

నోబెల్ పురస్కారం పొందిన వెనిజులా నాయిక మరియా కొరీనా మచాడో



2లో.



# హైడ్రా చర్యలతో రియల్ పరుగులు

### హైడ్రా తో ఆక్రమణదారుల్లో దడ

మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సీఎం

హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్,**అక్టోబర్: 10 ప్రజావినికిడి**

హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు.

మిగతా 2లో.



## మావోయిస్టుల్లో విభేదాలు నిజమే

డిజిపి ఎదుట లొంగిపోయి న మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు వికాస్



## ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం

ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు..

ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు





2లో.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే

జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్





విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం

గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం

అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు

పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం

ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ



విశాఖ ఇక మినీ ముంబై...

ఏపీ కేబినెట్ లో కీలక నిర్ణయాలు

రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఆమోదం!

# పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్...!

విజయవాడ,**అక్టోబర్: 10 ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1.17 లక్షల కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

మిగతా 2లో.

## ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాం

భారత గడ్డపై నుంచి పాకిస్థాన్ కు ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్... ఇండియాపై ప్రశంసలు

తమ బాటలోనే నడవాలంటూ పాకిస్థాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి హితవు

తమ ధైర్యాన్ని పరీక్షించవద్దంటూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక

భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సమావేశమైన అనంతరం ముత్తఖీ విలేకరులతో మాట్లాడారు. "గత నాలుగేళ్లలో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలను ఆఫ్ఘన్ గడ్డపై

మిగతా 2లో.



## వెనిజులా పోరాటయోధురాలు
# మచాడో కు నోబెల్ పురస్కారం

న్యూఢిల్లీ, **అక్టోబర్: 10 ప్రజావినికిడి** పతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్వెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

## ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాం

(మొదటి పేజి తరువాయి)

నుంచి పూర్తిగా ఏరివేశాం. ప్రస్తుతం దేశంలో ఒక్క ఉగ్రవాది కూడా లేదు. అంగుళం భూమి కూడా వారి ఆధీనంలో లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి, "శాంతి కోసం మేం చేసినట్లుగానే ఇతర దేశాలు కూడా ఉగ్రవాద సంస్థలపై చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.కాబూల్ పేలుళ్ల గురించి మాట్లాడుతూ... "ఇలాంటి చర్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావు. చర్చలకు మేం సిద్ధంగా ఉన్నాం. వాళ్ల సమస్యలను వాళ్లే పరిష్కరించుకోవాలి. 40 ఏళ్ల తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొంది. దీనితో ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు" అని ముత్తాఖీ అన్నారు. ఆఫ్ఘన్ల ధైర్యాన్ని పరీక్షించాలని ఎవరూ ప్రయత్నించవద్దని, అలా చేయాలనుకుంటే సోవియట్ యూనియన్, అమెరికా, నాటోలను అడిగి తెలుసుకోవాలని గట్టిగా హెచ్చరించారు.మరోవైపు, భారత్‌తో సంబంధాలపై ముత్తాఖీ ప్రశంసలు కురిపించారు. ఆఫ్ఘనిస్థాన్‌తో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తామని జైశంకర్ హామీ ఇచ్చారని తెలిపారు. భూకంపం సంభవించినప్పుడు మొదటగా స్పందించి ఆదుకున్నది భారతేనని గుర్తుచేసుకున్నారు. పరస్పర గౌరవం, వాణిజ్యం ఆధారంగా భారత్‌తో బలమైన స్నేహాన్ని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

(మొదటి పేజి తరువాయి)

. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

### మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే

### జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

### పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



హైదరాబాద్,**అక్టోబర్: 10 ప్రజావినికిడి** బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు.ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

--------

# హైడ్రా చర్యలతో రియల్ పరుగులు

(మొదటి పేజి తరువాయి)



ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనిభట్టి విక్రమార్క తెలిపారు.

# మావోయిస్టుల్లో విభేదాలు నిజమే

## డిజిపి ఎదుట లొంగిపోయి న మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు వికాస్

హైదరాబాద్**అక్టోబర్: 10 ప్రజావినికిడి**

మావోయిస్టు పార్టీలో విభేదాలు ఉన్నమాట వాస్తవమే అని డిజిపి ఎదుట లొంగిపోయి న మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు వికాస్ కీలక వ్యా ఖ్యలు చేశారు. ఈ మేరకు కుండబద్దలు కొట్టారు. మావోయి స్ట అగ్రనేతల మధ్య విభేదాలు మొదలయ్యాయన్నారు. ఆ యుధాలు వదిలిపెట్టాలనే అంశంపైనే దండకారణ్యంలో విస్తృతంగా చర్చ జరుగుతోందని చెప్పారు. ఇదేం కొత్త కా దని మావోయిస్టుల్లో ఆధిపత్య పోరు సహజమే అని స్పష్టం చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు కీలక మావోయిస్ట లు డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట శుక్రవారం లొంగిపోయారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వారు లొంగిపోయినట్లు డిజిపి మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని మావో యిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు తెలిపారు. మావోయిస్టు కీలకనేతలు అజ్ఞాతం వీడి పోలీసుల ముందుకు వస్తున్నారన్నారు. మిగతావారు కూడా త్వరగా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు వారికే ఇస్తామని స్పష్టం చేశారు. ఈమధ్య కాలంలో 412 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ప్రస్తుతం సిపిఐ మావోయిస్టులో 72 మంది అజ్ఞాత మావోయిస్టు కేడర్లు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారన్నారు. అలాగే మొత్తం 12 మంది కేంద్ర కమిటీ సభ్యుల్లో ఎనిమిది 10 మంది తెలంగాణకు చెందినవారే ఉన్నారన్నారు. ఇటీవల నలుగురు స్టేట్ కమిటీ మెంబర్లు, ఇద్దరు డివిజనల్ కమిటీ మెంబర్లు సరెండర్ అయ్యారన్నారు. ఆయుధాల అప్పగింతపై విడుదలైన లేఖ కూడా నిజమని భావిస్తున్నా మని డిజిపి శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై, ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు చెప్పారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, 35 ఏళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నట్లు చెప్పారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు 11 ఏళ్ళ వయస్సులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరాడని వెల్లడించారు. 1993లో నర్సంపేట దళంలో చేరి, వివిధ హోదాల్లో పని చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తన భార్య గంగతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు చెప్పారు. మరోవైపు మావోయిస్టులు ఆయుధాలు అప్పగించి సాయుధ పోరాటాన్ని వీడాలని, దీనిపై పార్టీ సభ్యులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఇటీవల మల్లోజుల వేణుగో పాల్ మీడియాకు బహిరంగ లేఖ విడుదల చేసిన సంగతి విదితమే. దీనిపైనా డిజిపి స్పందిస్తూ మల్లోజుల లొంగుబాటుకు సంబంధించిన సమాచారం తమకు ఇంకా చేరలేదన్నారు.

# పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్...!

(మొదటి పేజి తరువాయి)

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (%జ=ణూ%) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

**ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం**

**ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు**

**తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు..**

**ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు**

**కొత్తగా రెండు యూనికార్న్‌ల ఆవిర్భావం.. 23 టేకోవర్లు నమోదు**

న్యూఢిల్లీ, **అక్టోబర్: 10 ప్రజావినికిడి**

భారత ఫిన్‌టెక్ రంగం ప్రపంచ వేదికపై తన బలాన్ని చాటుకుంటోంది. స్టార్టప్‌లకు నిధుల సమీకరణలో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించింది. 2025 మొదటి తొమ్మిది నెలల్లో మన దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు ఏకంగా 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,300 కోట్లు) నిధులను సమీకరించాయి. ఈ విషయాన్ని ప్రముఖ ప్రైవేట్ మార్కెట్



ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ 'ట్రాక్సన్' శుక్రవారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది.

నివేదిక ప్రకారం, ఈ ఏడాది తొలి దశ (ఎర్లీ-స్టేజ్) స్టార్టప్‌లకు నిధులు పెరగడం విశేషం. 2024లో ఇదే సమయానికి 555 మిలియన్ డాలర్లుగా ఉన్న పెట్టుబడులు, ఈ ఏడాది 598 మిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇది వర్ధమాన కంపెనీలపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోంది. అయితే, చివరి దశ (లేట్-స్టేజ్) స్టార్టప్‌ల నిధులు మాత్రం 1.2 బిలియన్ డాలర్ల నుంచి 863 మిలియన్ డాలర్లకు తగ్గాయి. సీడ్-స్టేజ్ ఫండింగ్ కూడా 129 మిలియన్ డాలర్లకు తగ్గింది.

ఈ కాలంలో రెండు అతిపెద్ద ఫండింగ్ రౌండ్లు జరిగాయి. గ్రో (%+తీశీఱ%) సంస్థ సిరీస్ %ఖీ% రౌండ్‌లో 202 మిలియన్ డాలర్లు, వీవర్ సర్వీసెస్ 170 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. ఇదే సమయంలో మొత్తం 23 కంపెనీల టేకోవర్లు జరిగాయి. వీటిలో రిజల్టిక్స్‌ను డిజినెక్స్ సంస్థ 2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం అతిపెద్ద ఒప్పందంగా నిలిచింది. అంతేకాకుండా, శేషాసాయి అనే సంస్థ ఐపీవోకి రాగా, కొత్తగా రెండు యూనికార్న్‌లు కూడా ఆవిర్భవించాయి.

దేశంలో ఫిన్‌టెక్ పెట్టుబడులకు కర్ణాటక రాజధాని బెంగళూరు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. మొత్తం నిధులలో 52 శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉండగా, 22 శాతం వాటాతో ముంబై రెండో స్థానంలో నిలిచింది.ఈ నివేదికపై ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ మాట్లాడుతూ, "నిధుల సమీకరణలో కొంత మందగమనం ఉన్నప్పటికీ భారత ఫిన్‌టెక్ రంగం ఎంతో పటిష్టంగా ఉంది. తొలి దశ స్టార్టప్‌లపై పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గలేదనడానికి కొత్త యూనికార్న్‌ల ఆవిర్భావమే నిదర్శనం," అని తెలిపారు. "బెంగళూరు, ముంబై వంటి నగరాలు ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం భారత స్టార్టప్ వ్యవస్థ పరిణతికి సంకేతం. భవిష్యత్తులో ఈ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు మరింత పెరిగి, దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెరుగుతాయని ఆశిస్తున్నాము," అని ఆమె వివరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శనివారం11 అక్టోబర్ 2025

## శ్రీ నాభిశీల బొడ్రాయి పండగ మూడవ వార్షికోత్సవ సందర్భంగా అన్నప్రసాద దాత

### అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపిటిసి2 తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్





**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** మెట్టు లో శ్రీశ్రీ నాభిశీల బొడ్రాయి పండుగ మూడవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ మాట్లాడుతూ,ఈ మూడవ సంవత్సరం బొడ్రాయి తల్లి అనుగ్రహంతో ఆశీస్సులతోఅన్నదానం నిర్వహిస్తున్నానని ఆ అమ్మవారి ఆశీస్సులు మా కుటుంబం పై గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.మరొకసారి ప్రజలకు సేవ చేయాలనిఅమ్మవారిని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

## జనం లోకి కాంగ్రెస్ బాకీ కార్డు



**ప్రజావినికిడి(వాజేడు)అక్టోబర్10,**
వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చర్ల (నుగూర్) మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదెబోయిన. బుచ్చయ్య మండల అధ్యక్షుడు పెనుమాళ్ల రామకృష్ణ రెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణి చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిన ఆరు గ్యారంటీలు, 420,హామీలు అమలు చేస్తాము అని చెప్పి ఓట్లు దండుకోని అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిసిన అమలు చెయ్యకపోవడంతో నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకీ పడ హామీలను ఎండగడుతూ, గ్రామంలో ఇంటింటికి బాకీ కార్డులు పంపిణి చెయ్యడం జరిగింది అని అలాగే అమలు చెయ్యలేని హామీలతో పాటు 42%శాతం బిసి రిజిస్ట్రేషన్లు హమలు చేస్తామని కళ్ళబొళ్ళు మాటలు చెపుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా సిఎం రెవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పెనుమల్ల రామకృష్ణ రెడ్డి గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పాయం జయలక్ష్మి, మండల నాయకులు పాయం జానకి రమణ, నాంపల్లి లక్ష్మి నారాయణ మొడెం నాగరాజు,సంజీవరాణి,,ముత్త్యాబోయిన గిరిబాబు మహిళా కార్యకర్తలు నాయకలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుడు మీర్‌ఖాన్ పేట గ్రామవాసి

## కాకి నరసింహ ముదిరాజ్ కు దక్కిన మహాత్మా గాంధీ శాంతి అవార్డు 2025 గౌరవం



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
జిల్లా కందుకూరు మండలం మీర్కాన్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరు మండల బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా యువత ఉపాధ్యక్షులుగా మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ కు మహాత్మా గాంధీ శాంతి అవార్డు కు ఎంపిక అనంతరం కాకి నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ శాంతి అవార్డు నాకు రావడం చాలా సంతోషంగా ఉందని 2025 సంవత్సరానికి నన్ను ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈనెల 14వ తేదీన మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఆబిడిష్ బొగ్గులకుంట ఆడిటోరియంలో మహాత్మా గాంధీ శాంతి జయంతి ముగింపు ఉత్సవాలు పురస్కరించుకొని ఆరోజు ఆ కార్యక్రమంలో నాకు ఏ అవార్డుని ప్రధానం చేస్తారు.అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని కెసిఆర్ నాయకత్వంలో అనేక పోరాటాలు ర్యాలీలు తో ప్రజలను చైతన్యం చేశామని ఎన్నో కేసులు పెట్టిన తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడమని కెసిఆర్ ని అరెస్టు చేసినప్పుడు రోడ్డుపై ధర్నాలు ర్యాలీలు చేసామని పలు కేసులు నామీద ఉన్నాయని కొన్ని సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరిగానని భార్యా పిల్లలను రోడ్డు మీద వదిలేసి పోలీస్ స్టేషన్లు కోర్టు చుట్టూ తిరిగానని ఉద్యమాలు చేసి రాష్ట్రం సాధించుకున్నందుకు దక్కిన గౌరవమే ఈ మహాత్మా గాంధీ శాంతి అవార్డు 2025 నాకు దక్కిన గౌరవం అని ఆయన అన్నారు గతంలో ఎన్నో పురస్కార అవార్డులు అందుకున్నానని మంచి పని కోసం నేను ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటానని తెలిపారు. సహకార స్వచ్ఛంద సేవ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు.

## జాతీయ తపాలా దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ తపాలా కార్యాలయాన్ని సందర్శించిన గ్రేస్ గార్డెన్ విద్యార్థులు



**ప్రజావినికిడి,(షాద్‌నగర్),అక్టోబర్ 10:**
జాతీయ తపాలా దినోత్సవంసందర్భంగా ఇండియన్ మాంక్స్ గ్రేస్ గార్డెన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్,షాద్‌నగర్ విద్యార్థులు స్థానిక తపాలా కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్శనలో విద్యార్థులు తపాలా విభాగం పనితీరు మరియు లేఖరచన ప్రాముఖ్యత గురించి అవగాహన పొందారు.కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు ఒక హృదయపూర్వక లేఖ రాసి స్వయంగా తపాలా పెట్టెలో వేసి పంపించారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ తపాలా కార్యాలయ సిబ్బంది విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించి,ఒక లేఖ ఎలా పంపబడుతుంది,ఎలా గమ్యస్థానానికి చేరుతుంది అనే ప్రక్రియను వారికి వివరించారు.తపాలా అధికారి శ్రీ డి.ఎ.ఈశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఈ రోజుల్లో తపాలా శాఖ అనలాగ్ ప్రపంచం నుండి డిజిటల్ యుగానికి మార్పు దశలో ఉందని చెప్పారు.భారత తపాలా శాఖ గ్రామీణ భారతాన్ని ఆధునిక భారతదేశంతో కలిపే కీలక వంతెనగా వ్యవహరిస్తోందని ఆయన వివరించారు.విద్యార్థులకు మై స్టాంప్,సుకన్య సమృద్ధి యోజన,పీపీఎఫ్,ఎన్ఎస్‌సీ మరియు ఆర్‌డీ ఖాతాలు వంటి పథకాలను వివరించి,చిన్న వయసులోనే పొదుపు మరియు డబ్బు నిర్వహణ పాఠాలను నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు.
గ్రేస్ గార్డెన్ స్కూల్ ప్రతినిధి శ్రీ ఆశిష్ బాబు మాట్లాడుతూ,వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో సంప్రదాయ సమాచార పద్ధతులను అర్థం చేసుకోవడం ద్వారా ప్రస్తుతాన్ని లోతుగా తెలుసుకోవచ్చని అన్నారు.భూతకాలాన్నిఅర్థం చేసుకోవడం ప్రస్తుతాన్ని స్పష్టంగా గ్రహించడానికి, భవిష్యత్తుసమస్యలను పరిష్కరించడానికి దారి చూపుతుంది.అని ఆయన పేర్కొన్నారు.పాఠ్యపుస్తకాలకు అతీతంగా నిజజీవితాన్ని అర్థం చేసుకునే దిశగా విద్యార్థులకు ఈ సందర్శనం ఉపయుక్తమని కూడా అన్నారు.తపాలా సహాయకురాలు శ్రీమతి మౌనికా చౌహాన్,పోస్టుమెన్లు జమీల,హరికృష్ణ,విక్రమ్ రెడ్డి,సాయి కుమార్ అదేవిధంగా అభిషేక్ విద్యార్థులతో మాట్లాడి తపాలా కార్యాలయ రోజువారీ పనితీరును లేఖల వర్గీకరణ నుండి ప్రజా సేవల నిర్వహణ వరకు చూపించారు. విజిట్ ముగింపులో విద్యార్థులు ఆనందంతో,ఆసక్తితో తిరిగి పాఠశాలకు చేరుకున్నారు.లేఖను పోస్టు చేసిన అనుభవం మాత్రమే కాకుండా,భారతదేశంలో కోట్లాది హృదయాలను కలిపే తపాలా వ్యవస్థపై కొత్త గౌరవం ఆదరాభిమానాన్ని కూడా వారు తీసుకువెళ్లారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టిని సారించండి..

### మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశం.. - హెచ్ఎండిఏ ద్వారా రూ.10కోట్ల నిధులు..

### నూతన కాలనీల అభివృద్ధిపై సిబ్బందితో సమీక్ష సమావేశం..



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**రోజురోజుకు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిని పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల రూపకల్పనతో పూర్తి చేయాలని దీనికి సంబంధించి ఎన్ని నిధులైన ప్రభుత్వం వెచ్చించడానికి సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర మున్సిపల్అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎండిఏ నిధుల ద్వారా 10 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొత్త కాలనీలు తదితర ప్రాంతాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.మున్సిపల్ పరిధిలోని నూతన కాలనీలకు సిసి రోడ్లు డ్రైనేజీకి సంబంధించిన పనులతో పాటు విద్యుత్ తదితర అంశాల విషయంలో ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు.హెచ్ఎండిఏ నిధులు 10 కోట్ల రూపాయలు ద్వారా కొత్త కాలనీలలో అవసరమైన మేరకు చర్యలు చేపట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అనేక దశలవారీగా నిధులను విడుదల చేసి పట్టణ ప్రగతికి కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అవంతరాలు ఇబ్బందులు తల్లితండ్రు తమ శక్తివంతన లేకుండా సిబ్బంది సహకారంతో పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తూ కొత్త కాలనీలలో కూడా అభివృద్ధిపై దృష్టి పెడతామని అక్కడ తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే అధికారులు చేపడతారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు ఉన్నారు.

## పేదింటి విద్యార్థిని చదువుకు తెలంగాణ జాగృతి అండ..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
పేదింటి విశ్వకర్మ కార్మిక కుటుంబానికి తెలంగాణ జాగృతి అండగా నిలిచింది. హైదరాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన శామీర్ పేట నరేంద్రాచారి,స్వప్న దంపతుల కుమార్తె ఆశ్రిత మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్ లో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించారు.రెక్కల కష్టంపై బతికే నరేంద్రాచారిహఠాన్మరణం పాలవడంతో బిడ్డ చదువు అగమ్యగోచరంగా మారింది.విద్యార్థిని తల్లి స్వప్నకు కుమార్తె కాలేజీ ఫీజు చెల్లించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో విశ్వకర్మ టీవీ చానల్ నిర్వాహకుడు నర్సింహా చారిని సంప్రదించగా ఆయన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు ఆశ్రిత పరిస్థితిని వివరించారు.ఆమె ముందుకు వచ్చి ఆశ్రిత ఫీజు చెల్లిస్తానని భరోసానిచ్చారు. మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని శుక్రవారం ఆశ్రిత,ఆమె తల్లి స్వప్నకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులైన

## కట్టా సుధాకర్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన ఆత్మీయులు శ్రీ కట్టా సుధాకర్ రెడ్డి ని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.వారి తో పాటు బీజేపీ నాయకుడు గిరివర్ధన్ రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా ఆయన భగవాన్ మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో సుధాకర్ రెడ్డి మరింత ఆధ్యాత్మిక సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## హ్యాట్సాఫ్ హయత్ నగర్ సీఐ..

### తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత..



**ప్రజావినికిడి,(హయత్ నగర్):**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర హోటల్ వద్ద ఆడుకుంటూ వచ్చి తప్పిపోయి బాలుడు ఏడుస్తూ స్థానికులకు కనిపించాడు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ బాలుడిని హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ చేరదీసి ఈ విషయాన్ని అన్ని సోషల్ మీడియాలో వైరల్ చేశారు.దీంతో తల్లిదండ్రులు బాలుడి ఆచూకీ తెలుసుకొని పోలీస్ స్టేషన్ కి వెళ్లారు.తమ కుమారుడినీ క్షేమంగా పోలీసులు అప్పగించడంతో తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు.వారి కళ్ళల్లో కన్నీటితోపాటు ఆనంద భాష్పాలు వెల్లి విరిసాయి.హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తీసుకున్న చొరవపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి

## జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీసీ సేన నాయకుల ధర్నా..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్ జిల్లేడు చౌదర్ గూడ మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ పై కోర్టు స్టే విధించడంపై రాస్తారోకో ధర్నా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ జిల్లా మీడియా అధ్యక్షలు గిరిబాబు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగుడ మండల పరిధిలోని బీసీ సేన నాయకురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై విధించిన స్టేట్ వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా నిర్వహించారు 42 శాతం రిజర్వేషన్ అమలు కొరకై కృషి చేయాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. బీసీలకు వారికి రాజకీయపరంగా రావాల్సిన 42 శాతం వాటాన్ని అగ్రవర్ణాలు అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని వారు విన్నవించుకున్నారు. బీసీలకు న్యాయం చేయాలని వారి హక్కులను హరించే కుట్రలను అడ్డుకోవాలని బీసీలకు అండగా నిలవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా శుక్రవారం రోజు చౌదర్ గూడా హెడ్ క్వార్టర్ లో భారీ ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది బీసీలందరూ కలిసికట్టుగా ఉద్యమించే సమయం ఆసన్నమైంది అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశనాయక్ మద్దతు తెలపడం ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు అలాగే భవిష్యత్తులో కూడా వారి సహకారం బీసీ సేనకు బీసీలకు ఉండాలని కోరుకున్నారు అన్ని పార్టీలవాళ్ళు ఈ ధర్నాలో పాల్గొనడం సంతోషంగా ఉంది అన్నారు,ఈ ధర్నా పోలీసులు జోక్యం తో సధుమరిగింది.ఈ కార్యక్రమంలో చౌదర్ గూడా ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, కొందుర్గ్ మండల అధ్యక్షురాలు వీరాపురం అనిత గౌడ్, బీసీ సేన కార్యవర్గ సభ్యులు కావలి వెంకటేష్,సాగర్, బాలమణి,పొట్టి లావణ్య,సుంకరి లక్ష్మి, సుంకరి శ్రీను,కన్నా, మల్లేష్,కన్న,జంగయ్య పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ గంజ్ వినాయకుడి వద్ద

## సంకష్టహార చతుర్దశి పూజలు..

విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం.. - ఆలయ సన్నిధిలో భక్తులకు “జర్నలిస్ట్ కేపీ” అన్న వితరణ..

ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ మెంబర్ చేగూరి వేణుగోపాల్.. - పాల్గొన్న పట్టణ ప్రముఖులు, జర్నలిస్టులు..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

మనుషుల్లో కులాలు, మతాలు ఉండవచ్చు.. అందుకు అనుగుణంగా ఒక్కొక్కరూ ఒక్కొక్క రూపంలో దైవాన్ని పూజిస్తారు.ఎవరు ఏ రూపంలో పూజించినా దేవుడు మాత్రం ఒక్కడే..దైవానికి మతం లేదు.. మానవత్వం మాత్రమే ఉంటుంది.దాన్ని ప్రతి మనిషి అలవర్చుకొని మతాలకు అతీతంగా జీవితాన్ని ముందుకు నడిపించాలని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపి) అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని గంజ్ లో గల గణపతి ఆలయం వద్ద శుక్రవారం సంకష్టహర చతుర్దశి పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు,అక్కడ గంజిలో పనిచేసే కార్మికులకు జర్నలిస్ట్ కేపీ అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ,ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడాన్ని మించిన సేవ మరొకటి లేదని అన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం కూడా చేపట్టారు.విశ్రాంత ఉద్యోగులు స్వరాజ్ బాబు,శివ నాగయ్య, మాణిక్యం తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి,రవి, రమేష్,శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారు.


### ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ మెంబర్ చేగూరి వేణుగోపాల్

**శుక్రవారంరోజు అన్నదాత ఎండి ఖాజా పాషా (కేపీ)**

ఆశ్వీయుజ మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. శుక్రవారం రోజు అన్నదాత ఎండి ఖాజా పాషా (కేపి)ఆలయ సభ్యులు అన్నదాత ఖాజా పాషా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేగూరి వేణుగోపాల్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల సత్యనారాయణ,28వ వార్డు గాంధీనగర్ కాలనీ 28వ వార్డ్ మాజీ మెంబర్ చేగూరి వేణుగోపాల్, చిల్కమారి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి,వన్నాడ వెంకటేష్ గౌడ్,అంతటి కోటిలింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్,శ్రీశైలం గౌడ్ (లడ్డు),శేరి శ్రీనివాస్ రెడ్డి, అమరలింగేశ్వర ప్రవీణ్,ఏ.అభిలాష్, గంద్రాతి మహేష్, బిక్కు మల్ల శ్రీనివాస్, శ్రీధర్,సుదీప్ జాదవ్ దంపతులు,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహెూటి, తాడిశెట్టి ప్రకాష్,గోవింద్, మహావీర్,రాజేష్ మాలాని,ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి,మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ టీడీపీ నేత కు టోకరా...

**సత్తుపల్లి/అక్టోబర్: 10 ప్రజావినికిడి** ఆదునిక టెక్నాలజీ ఏ ఐ ద్వారా ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు, మాజీ మంత్రి వీడియో కాల్ చేసినట్లుగా తెలంగాణ టీడీపీ నేతలను గుర్తు తెలియని వ్యక్తి మోసాగించాడు. ఈ నెల 7 తారీఖున ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రాంతానికి చెందిన కొందరి నేతలకు ఓ వ్యక్తి ఫోన్ చేసాడు. దేవినేని ఉమా పేరు తో ఆ వ్యక్తి ఫోన్ చేసి తెలంగాణా స్థానిక సంస్థల లో బి ఫామ్ ఇప్పిస్తాను అన్నాడు. అదేవిధంగా మీతో సిఎం చంద్రబాబు మాట్లాడుతారనీ చెప్పాడు. కాసేపటికి వీడియో కాల్ లో చంద్రబాబు ను పోలిన వ్యక్తి మాట్లాడారు. ఈ క్రమంలో రూ.10 వేలు ఇవ్వాలని అడగడం తో వీరికి అనుమానం కలిగింది. తర్వాత వివరాలు తెలుసుకొని ఎవరు కూడా ఇలాంటి సైబర్ మోసాల లో పడవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




# బొడ్రాయి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దసరా గుడి ప్రాంగణంలో జరుగుతున్న బొడ్రాయి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా కార్యక్రమాలుచేపట్టాలని కోరారు.తన వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,మల్లేష్ ముదిరాజ్ బొడ్రాయి ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో

## ముగ్గురు బాలికలు అదృశ్యం..




**ప్రజావినికిడి,(నిజామాబాద్):**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ వసతి గృహం నుండి కనిపించకుండా పోయిన ముగ్గురు విద్యార్థినులు


ఇద్దరు 10వ తరగతి విద్యార్థినులు, ఒక 9వ తరగతి విద్యార్థిని ఉదయం 5 గంటలకు హాస్టల్ నుండి వెళ్లిపోయినట్లు గుర్తించిన సిబ్బంది.హాస్టల్లో విద్యార్థులు చీటీలపై కొన్ని ప్రాంతాల పేర్లు రాసి లక్కీ డ్రా తీశారని, చీటీల్లో వచ్చిన ప్రాంతాలకు వెళ్తున్నట్టు సదరు విద్యార్థులు స్నేహితులకు చెప్పారని పోలీసులకు తెలిపిన హాస్టల్ సిబ్బంది..తోటి విద్యార్థుల సమాచారం మేరకు అదృశ్యమైన బాలికల కోసం గాలిస్తున్న పోలీసులు..

# ఇంజనీరింగ్ కాలేజీలో భారీ చోరీ

రంగారెడ్డి,**అక్టోబర్: 10 ప్రజావినికిడి** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఓ ఇంజినీరింగ్ కాలేజీలో భారీ చోరీ జరిగింది. అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీలో దుండగులు రూ.కోటి ఎత్తుకెళ్లారు. గుర్తించిన కాలేజీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కాలేజీని పరిశీలించారు. కళాశాల పరిసరాల్లో సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ ఘనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

## డ్రగ్స్‌ముఠా నుంచి 3కోట్ల హవాలా డబ్బు పట్టివేత



హైదరాబాద్,**అక్టోబర్: 10 ప్రజావినికిడి** రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ మరో ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించి రూ.3 కోట్ల హవాలా డబ్బును ముంబయిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న దగ్గారం ప్రజాపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్ మనీ లాండరింగ్ చేస్తున్న కింగ్‌పిన్ దర్గారం ప్రజాపతిని ఈగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో రూ.3 కోట్ల హవాలా డబ్బును ఈగల్ బృందం స్వాధీనం చేసుకుంది. నైజీరియా డ్రగ్ క్వారంటెల్‌కు డబ్బు సరఫరా చేసిన నెట్వర్క్‌ని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

# ఎనిమిదేళ్ల చిన్నారిపై యువకుడి అత్యాచారం

హైదరాబాద్,**అక్టోబర్: 10 ప్రజావినికిడి** హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. గంజాయి మత్తులో ఓ దుండగుడు 8 ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దంపతులు హైదరాబాద్ ?సైదాబాద్ పరిధిలోని సింగరేణి కాలనీలో కూతురు(8), కుమారుడు(7) లతో నివసిస్తూ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దంపతులిద్దరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇద్దరు చిన్నారులను ఇంటికి పిలిచాడు ఓ యువకుడు. సోదరుడి ముందే బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక అనారోగ్యానికి గురవ్వగా, తల్లిదండ్రులు చిన్నారి తమ్ముడిని నిలదీశారు. దీంతో ఆ బాలుడు జరిగిన విషయాన్ని చెప్పాడు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహాయంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## చదుకోవడం ఇష్టం లేకనే..!

# ఫినాయిల్ తాగిన విద్యార్థి..

**కేశంపేట మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఘటన..**

**పాఠశాలను సందర్శించిన కేశంపేట విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్..**

**ఘటనపై మీడియా బృందం పరిశీలన..**

**విద్యార్థులు నా కన్నబిడ్డ లాంటివారు ప్రిన్సిపల్ ప్రీతి..**

**మరో విద్యార్థి సహాయంతో ఫినాయిల్ సేవించిన హర్షవర్ధన్..**

**గతంలో రెండు పర్యాయాలు గురుకులం నుండి పరారు..**





**ప్రజావినికిడి,(కేశంపేట):**
రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం జ్యోతిబాపూలే ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఫినాయిల్ తాగిన విద్యార్థి సంఘటనలో కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి. పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక విద్యార్థి ఫినాయిల్ సేకరించి దానిని సేవించాడు.దీనికి మరో విద్యార్థి తెలియకుండానే అతడికిసహకరించాడుదసరాకు ఇంటికి వెళ్లి వచ్చిన హర్షవర్ధన్ అనే పదవ తరగతి విద్యార్థి నిన్న అల్పాహారం సమయంలో ఫినాయిల్ బాటిల్ లో కొంచెం ఫినాయిల్ సేవించిన ఘటనపై కేశంపేట మండలం సంగెం విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ శుక్రవారం గురుకులాన్ని సందర్శించారు అదేవిధంగా స్థానిక మీడియా ప్రతినిధులు సైతం ఈ ఘటనపై వాస్తవాలను పరిశీలించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న హర్షవర్ధన్ తన సహచర విద్యార్థి వీరాంజనేయులు సహకారంతో ఫినాయిల్ బాటిల్ ను తెప్పించుకుని దానిని సేవించాలని ఎంఈఓ చంద్రశేఖర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనికి సంబంధించిన సిసి ఫుటేజీని పరిశీలించాక విద్యార్థి హర్షవర్ధన్ ఉద్దేశపూర్వకంగా ఫినాయిల్ తాగినట్టు స్పష్టం అవుతుంది.

విద్యార్థి ఫినాయిల్ సేవించాక వెంటనే పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి దీనిని గమనించి విద్యార్థిని వెంటనే స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు.

ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం ఆరా తీశారు.మీడియా ద్వారా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సొంత ఉద్దేశంతో ఫినాయిల్ తాగడం చదువుపై అయిష్టత వంటి విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అయితే ప్రభుత్వం, అదేవిధంగా గురుకుల సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో విద్యార్థులకు చదువులు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యార్థులు ఏదైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.

### గతంలో రెండుసార్లు పరారీ

ఈ గురుకుల పాఠశాలలో చిలకమర్రి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు హర్షవర్ధన్ రెండు పర్యాయాలు గురుకుల పాఠశాలలో తనకు చదువు ఇష్టం లేక పరారయ్యాడు అని ప్రిన్సిపల్ ప్రీతి తదితర సహచర ఉపాధ్యాయులు తెలిపారు.ఇటీవల దసరా సెలవులపై వెళ్లిన హర్షవర్ధన్ ఇటీవల గురుకులానికి వచ్చాడని తన తోటి విద్యార్థులతో గురుకులంలో చదువుకునే ఇష్టం లేదని తన కుటుంబ సభ్యులు బలవంతంగా ఇక్కడ చదువుపిస్తున్నారని తన గోడు వెళ్ళబోసుకున్నట్లు సహచర విద్యార్థులు మీడియా ముందు తెలిపారు.అందరూ విద్యార్థులు ఇక్కడ ఎంతో చక్కగా చదువుకుంటున్నారని వారికి ఉపాధ్యాయులు కూడా తమ కన్నబిడ్డల భావిస్తూ విద్యను అందిస్తున్నారని ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వారు విద్యను అభ్యసిస్తున్నారని కేవలం హర్షవర్ధన్ తనకు చదువుకోవడం ఇష్టం లేక ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని అయినా అతనికి తమ బిడ్డలని భావించి చికిత్స చేయించామని ప్రిన్సిపల్ ప్రీతి తెలిపారు.గతంలో కూడా ఈ విద్యార్థి కొంత చదువుపై విముక్తా కనపరిచే వాడని పాఠశాల పీఈటి శ్రీనివాస్ పేర్కొన్నారు.సిసి ఫుటేజీలో ఫినాయిల్ బాటిల్ మరో విద్యార్థితో కలిసి తీసుకువెళ్లి ఒక మూత వరకు సేవించి ఉండవచ్చని ఇది సిసి ఫుటేజ్ లో తెలిసిందని వారు పేర్కొన్నారు. చదువుకుంటున్న విద్యార్థి హర్షవర్ధన్ పెద్దమ్మ సంతోష కూడా ఈ పాఠశాలలోనే స్వీపర్గా పనిచేస్తుంది. ఆమె ముందు కూడా పలు సందర్భాల్లో చదువుపైష్టత చూపిన సందర్భాలు ఉన్నాయని ఈ సందర్భంగా మీడియా ముందు తెలియజేసింది.

### గురుకులం సందర్శించిన ఎంఈఓ చంద్రశేఖర్

విద్యార్థి హర్షవర్ధన్ ఫినాయిల్ తాగిన ఘటనపై కేశంపేట మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ శుక్రవారం గురుకులాన్ని సందర్శించారు. పాఠశాలలో ఆయన పలు విభాగాలను సందర్శించి ఉపాధ్యాయులతో అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడారు.ఘటనపై ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధగా చదువుకోవాలని అమ్మానాన్న తమపై ఎంతో నమ్మకం పెట్టుకుని గురుకులానికి పంపిస్తానని వారి ఆశలను వమ్ము చేయకుండా బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఎంఈఓ విద్యార్థులకు సూచించారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉపాధ్యాయులకు సూచించాలని తోటి స్నేహితులు కూడా ఉపాధ్యాయులకు అన్ని విషయాలు చెప్పవచ్చని అనవసరంగా ఇలాంటి విపత్కర పనులు చేపట్టి గురుకులానికి చెడ్డ పేరు ఆపాదించవద్దని సూచించారు.

### మీడియా మా వివరణ తీసుకోవాలి

గురుకులంపై విమర్శలు ఆరోపణలు వచ్చినప్పుడు ఒకసారి తమ అభిప్రాయం కూడా సేకరించే బాగుంటుందని పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి తెలిపారు. శుక్రవారం ఎంఈఓ చంద్రశేఖర్ తదితర మీడియా బృందం గురుకులాన్ని పర్యటించిన సందర్భంగా ఆమె తన ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవాలు ఏవి దాచిపెట్టడం జరగదని కాకపోతే విద్యార్థులు ఏదో తమ సొంత సమస్యలతో కొన్ని తికమక పనులు చేసినప్పుడు వాటిని గురుకులంపై
పేరెంట్స్ కూడా ఆపాదించడం సరికాదని తెలిపారు. విద్యార్థులకు ఇక్కడ ఎంతో స్వేచ్ఛ ఉందని వారికి సరైన సమయంలో భోజనం వసతి మంచి విద్య అందిస్తున్నామని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో వారికి విద్య లభిస్తుందని తెలిపారు.ఈ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.హర్షవర్ధన్ గతంలో రెండు సార్లు పాఠశాల నుండి పారిపోయాడని చదువుకోవడం ఇష్టం లేదని అహిష్టతగా వ్యవహరించడం తన తోటి విద్యార్థులు కూడా తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.గురువారం సదరు విద్యార్థి ఎందుకు ఫినాయిల్ తాగాడు తమ కూడా అర్థం కాలేదని తనకు చదువుపైష్టత ఉందని ఆమె స్పష్టం చేశారు. అయినా విద్యార్థులు తన కన్న పిల్లల లాంటి వారని ప్రిన్సిపల్ ప్రీతి పేర్కొంది.తాను కూడా హాస్టల్ విద్యార్థిని గాని రాణించాలని ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే చక్కని చదువు హాస్టల్ ద్వారా లభించిందని హామీ సందర్భంగా పేర్కొన్నారు.మీడియా ప్రతినిధులు ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు తప్పకుండా వివరణ కూడా అడిగితే బాగుంటుందని ఆమె అభిప్రాయం చేశారు.

---

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ స్టే పై రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిరసన.

**బీసీలకు న్యాయం చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం. ఓట్లు మావే రాబోయే రోజుల్లో రాజ్యాధికారం మాదే**

**పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్, వట్టే జానయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగం సూర్యరావు**

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నిప్పుపెట్టిన టిఆర్ పి నాయకులు. బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎన్నో దశాబ్దాలుగా ఈ దేశంలో రాష్ట్రంలో బీసీలు వెనకబడిపోయారు రాష్ట్రంలో మెజార్టీ ప్రజలైన బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని బీసీలకు రాజ్యాధికారం ధ్యేయంగా వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని. బీసీలను చట్టసభలకు పంపించడమే కోసమే ఏర్పడినటువంటి పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్ తేవడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యాడు ఆయన తెచ్చినటువంటి ఏదైతే జీవ ఉందో ఆ జీవో నాలుక గీసుకోవడానికి కూడా పనికిరాదని గతంలోనే మల్లన్న చెప్పడం జరిగిందని,అది నేడు అక్షర సత్యం అయిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకు ఈ 42 శాతం రిజర్వేషన్ ను తప్పుల తడకతో తీసుకువచ్చారని దీని కేవలం బీసిలను మభ్య పెట్టడం కోసమే ఇది జరిగిందని ఆరోపించారు.రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే జీవో 9 ను సవరణలు చేసి బీసీలకు విద్య ఉద్యోగాలలో అదేవిధంగా రాజకీయ పార్టీలలో సముచిత స్థానం దక్కే విధంగా కృషి చేయాలని హితువు పలికారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డి కి ఒక చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఓట్లు మావే రాబోయే కాలంలో సీట్లు కూడా మావే అవుతాయని జోష్యం చెప్పారు 2028 లో రాబోయే శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికారం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు శుక్రవారం రోజు ఎల్బీనగర్ లో రాష్ట్ర యువ నాయకుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఎల్బీనగర్ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది.తొలుత చౌరస్తాలో బైఠాయించి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఉన్న పేపర్లను తగలబెట్టి , రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ తక్షణమే రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు.

పోలీసులు సమన్వయ పాటిస్తూ వారి నిరసనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిరక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సుదగాని హరి శంకర్ గౌడ్ వట్టే జానయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగం సూర్యరావు పాల్గొని ప్రసంగించారు. మరియు రాష్ట్ర యువత నాయకులు కిరణ్ ముదిరాజు,పాకాల నరసింహ,ఖమ్మంపాటి రమేష్ రూపాని రాజ కోట్ల వసుదేవ్, మహమ్మద్ ఖదీర్,జన మౌని అంజన్ కుమార్ యాదవ్ గారు తదితర నాయకులు పాల్గొన్నారు.

---

## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

**ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం**

**జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు**



హైదరాబాద్,**అక్టోబర్: 10 ప్రజావినికిడి** జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

# శాంతికాముకులు ట్రంప్ లాగా ఉండరు !




**అక్టోబర్: 10 ప్రజావినికిడి**
ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్దాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పటికీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్దాలే కాదు..ఆర్థిక యుద్దాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్దాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడినని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాలస్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం. అదేవిధంగా అఫ్ఘానిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచానికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట ప్పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేడు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.

అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశమని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానించారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఈ మేరకు సౌదీ, యుఎఇ విదేశాంగ శాఖలు ప్రకటనలు జారీ చేశాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ, గాజా ప్రజానీకా నికి మూడు మాసాలకు సరిపడా ఆహార నిల్వలు తమ వద్ద వున్నాయని తెలిపింది. బందీల విడుదల, గాజా ప్రజలకు మానవతా సాయం పెంపు వంటి చర్యలు ఊరట కలిగిస్తాయని, దీర్ఘకాలిక శాంతికి దోహదపడ తాయని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం నెతన్యాహూ బలమైన నాయకత్వానికి అద్దం పట్టిందని కొనియాడారు. తన రాజకీయ అవసరాల కోసం, పదవిని కాపాడుకోవడం కోసం చిన్నారులు, మహిళలుసహా 70 వేల మందికిపైగా పాలస్తీనియన్లను బలిగొన్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును ప్రధాని మోడీ ప్రశంసించడం గమనార్హం.ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. గాజాలో కాల్పుల విరమణ జరపాలని, తన వద్ద బందీలుగా ఉన్న వారిని హమాస్ తక్షణమే విడుదల చేయాలని, నిరాటంకంగా మానవతా సాయాన్ని అందించాలని కోరుతూ ఈ ఏడాది ప్రారంభంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితిలో మూడో వంతు సభ్యులు సమర్ధించగా, భారత్ గైర్హాజరైంది.

ప్రత్యక్ష చర్చల ద్వారానే శాంతి నెలకొంటుందని అభిప్రాయపడింది. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలు కూడా విడుదలవుతారు. ఇజ్రాయిల్ విడుదల చేయాల్సిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసింది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుందన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్యం÷-ర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మొత్తంగా గాజాలో శాంతిని అందరూ కోరుకుంటున్నారు. గాజాను అడ్డం పెట్టుకుని ట్రంప్ మాత్రం నోబెల్ బహుమతి కోరుకుంటున్నారు.

# గాజా శాంతి ప్రణాళికకు ఓకే

### ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్ -ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ,, **అక్టోబర్: 10 ప్రజావినికిడి** గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్దాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక



గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్దాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్- హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం- హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.

## పాక్‌కు కొత్తగా ఆయుధ సరఫరా ఏదీ లేదు

### పాత ఒప్పందాల్లో ఏవైనా ఉంటే అందిస్తున్నాం

### అగ్రరాజ్యం అమెరికా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, **అక్టోబర్: 10 ప్రజావినికిడి** పాక్‌కు కొత్తగా ఎలాంటి ఆయుధాలను సరఫరా చేయడం లేదని అమెరికా తెలిపింది. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో మిగిలినవి ఏవైనా ఉంటే సరపరా చేస్తున్నామని పేర్కొంది. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల విషయంలో పాకిస్థాన్‌కు ఆయుధశక్తిని కొత్త పెంచింది లేదని అమెరికా స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులను పాక్‌కు ఇచ్చేందుకు అగ్రదేశం ఆమోదం తెలిపిందంటూ మీడియాలో వెలువడిన కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. వాటిపై భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అవన్నీ తప్పు అని తేల్చింది. గతంలో చేసుకొన్న ఒప్పందంలో ప్రస్తావించిన ఇప్పటికే ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగానే డెలివరీలు ఉంటాయని.. తాజాగా ఇచ్చే ఆయుధాల్లో కొత్తగా సామర్థ్యం పెంచినవి లేవని స్పష్టం చేసింది.

అమెరికా-పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల ఆయుధశక్తిని పెంచి పాక్‌కు అందించేలా అమెరికా రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసినట్లు మీడియా కథనాలు వచ్చాయి. పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలను అగ్రరాజ్యం ఆధునికీకరించే అవకాశం ఉందన్న ఊహాగానాలకు ఇది తావిచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి స్పందన వచ్చింది.

---------

## గవాయ్‌పై దాడికి ముందే దళిత ఐపిఎస్ ఆత్మహత్య

### ఇలాంటి పరిస్థితులు ఎక్కడివంటూ..ఎక్స్‌లో కేజ్రీవాల్ ప్రశ్న




న్యూఢిల్లీ,, **అక్టోబర్: 10 ప్రజావినికిడి** సిజెఐ గవాయ్‌పై జరిగిన దాడి మరువకముందే తాజాగా హర్యానా సీనియర్ దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పురాన్ ఆత్మహత్యపై ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆవేదన చెందారు. కుల వేధింపుల వల్లే ఐపిఎస్ అధికారిని ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించాయని కేజ్రీవాల్ ఆరోపించారు. దోషులకు వీలైనంత త్వరగా కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టులో చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై చెప్పు విసరబోయిన ఘటనను కేజ్రీవాల్ తీవ్రంగా ఖండించారు. గవాయ్‌పై దాడికి సంబంధించిన ఘటనపై సోషల్‌మీడియాలో దళితుల్ని, భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానిస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు ఈరోజు భారతదేశాన్ని ఎక్కడికి తీసుకువచ్చారనొ ఎక్స్ పోస్టులో కేజ్రీవాల్ ప్రశ్నించారు.

-------

### దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్

# విచారణ కోరుతూ వేసిన పిల్ కొట్టివేత

**న్యూఢిలీఅక్టోబర్: 10 ప్రజావినికిడి**
దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది. ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, విమర్శలకు దిగుతున్నాయని, వాటి దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు




తీసుకోకుండానే సమయం వృధా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు. ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని న్యాయవాది పిటిషన్‌లో కోరారు. పరిశ్రమల్లో వినియోగించే విషపూరిత రసాయనమైన డైఇథిలిన్ ÷-లగైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష మరియు పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని, ఔషదాల తయారీకి తగిన సూచనలు జారీ చేయాలని పిటిషన్ కోరింది. కోల్డ్రిఫ్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి పంపిణీ, విక్రయాలను నిలిపివేయాలని కోరింది. మధ్యప్రదేశ్‌లో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ సిరప్‌ను సూచించిన ప్రభుత్వ వైద్యుడిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై మరియు తమిళనాడుకి చెందిన సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# సింధు మూడోసారి

## బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్ల కమిషన్‌లో చోటు



న్యూఢిల్లీ: రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రతిష్టాత్మక ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అథ్లెట్ల కమిషన్‌లో మూడోసారి చోటు దక్కించుకుంది. నవంబరు 2025-నవంబరు 2029 కాలానికిగాను బీడబ్ల్యూఎఫ్ శుక్రవారం ప్రకటించిన నూతన సభ్యుల జాబితాలో మరోసారి సింధు పేరును చేర్చారు. తొలిసారిగా 2017లో ఈ కమిషన్‌కు ఎంపికైన సింధు.. ఆ తర్వాత 2021లో రెండోసారి స్థానం దక్కించుకున్న విషయం తెలిసిందే

# కాస్పరోవ్‌కు మరింత ఆధిక్యం

## ఆనంద్‌తో లెజెండ్స్ క్లచ్ చెస్




సెయింట్ లూయిస్ (అమెరికా): భారత దిగ్గజ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్‌తో లెజెండ్స్ క్లచ్ చెస్ టోర్నీలో రష్యా జీఎం గ్యారీ కాస్పరోవ్ తన ఆధిక్యాన్ని మరింత పెంచుకున్నాడు. రెండో రోజు జరిగిన నాలుగు గేమ్‌లలో రెండింటిలో కాస్పరోవ్ విజయం సాధించాడు. మరో రెండు గేమ్‌లు డ్రాగా ముగిశాయి. రెండో రోజు నాలుగు గేమ్‌ల్లో 6-2 ఆధిక్యంతో నిలిచిన గ్యారీ..మొత్తం ఎనిమిది గేమ్‌ల తర్వాత 8.5-3.5తో ముందంజలో నిలిచాడు. మూడో.. చివరి రోజు మరో నాలుగు గేమ్‌లు జరగనున్నాయి.

# విండీస్‌పై జైస్వాల్ తడాఖా..



**తొలి రోజే భారత్ భారీ స్కోరు**

- **వెస్టిండీస్‌తో రెండో టెస్టు: తొలి రోజు భారత్ 318/2**
- **అజేయ శతకంతో చెలరేగిన యశస్వి జైస్వాల్ (173 బ్యాటింగ్)**
- **87 పరుగులతో రాణించిన సాయి సుదర్శన్**
- **రెండో వికెట్‌కు 193 పరుగుల భారీ భాగస్వామ్యం**
- **క్రీజులో జైస్వాల్, గిల్.. పటిష్ట స్థితిలో టీమిండియా**

వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుత ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో, తొలి రోజు ఆట ముగిసే సమయానికి అజేయ శతకంతో (173 బ్యాటింగ్) కదం తొక్కాడు. ఫలితంగా, టీమిండియా తొలి రోజు కేవలం రెండు వికెట్లు కోల్పోయి 318 పరుగుల భారీ స్కోరుతో పటిష్ట స్థితిలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కలిసి తొలి వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి శుభారంభం అందించారు. ఆ తర్వాత రాహుల్ (38) ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించాడు. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో సుదర్శన్ (87) తన తొలి టెస్టు శతకానికి చేరువలో వికెట్ చేజార్చుకున్నాడు. జొమెల్ వారికన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోవడంతో నిరాశగా పెవిలియన్ చేరాడు. మరోవైపు, ఆరంభంలో ఆచితూచి ఆడిన యశస్వి జైస్వాల్, క్రీజులో కుదురుకున్న తర్వాత తన దూకుడు పెంచాడు. చెత్త బంతులను బౌండరీలకు తరలిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన టెస్టు కెరీర్‌లో ఐదోసారి 150 పరుగుల మార్కును దాటిన జైస్వాల్, డబుల్ సెంచరీ దిశగా సాగుతున్నాడు. సుదర్శన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (20బి)తో కలిసి జైస్వాల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి వీరిద్దరూ క్రీజులో ఉన్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్‌కు రెండు వికెట్లు దక్కాయి.




# ఐపీఎల్ మినీ వేలానికి డేట్ ఫిక్స్..

# ఈసారి ఇండియాలోనే!

- **డిసెంబర్ 14న ఐపీఎల్ 19వ సీజన్ మినీ వేలం**
- **రెండేళ్ల విరామం తర్వాత మళ్లీ భారత్‌లోనే నిర్వహణ**
- **వేలం వేదిక రేసులో ముంబై, బెంగళూరు నగరాలు**
- **నవంబర్ 15లోగా రిటెన్షన్ ఆటగాళ్ల జాబితా ఇవ్వాలి**
- **అశ్విన్ రిటైర్మెంట్‌తో చెన్నై పర్సు బలోపేతం**
- **కెప్టెన్ సంజూ శాంసన్‌పై రాజస్థాన్ కీలక నిర్ణయం?**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మినీ వేలానికి రంగం సిద్ధమవుతోంది. 19వ ఎడిషన్ కోసం ఆటగాళ్ల వేలం ప్రక్రియ డిసెంబర్ 14న జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అవసరమైతే డిసెంబర్ 13న కూడా నిర్వహించేందుకు వీలుగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మేరకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వర్గాలు ఫ్రాంచైజీలకు ప్రాథమిక సమాచారం అందించినట్లు వార్తలు వస్తున్నాయి.

గత రెండు సీజన్లుగా విదేశాల్లో జరుగుతున్న వేలంపాట, ఈసారి మళ్లీ స్వదేశానికి తిరిగి రానుంది. గతంలో దుబాయ్, జెడ్డాలలో వేలం నిర్వహించగా, ఈసారి భారత్‌లోనే జరపాలని నిర్వాహకులు భావిస్తున్నారు. వేలానికి ఆతిథ్యం ఇచ్చే నగరాల జాబితాలో ముంబై, బెంగళూరు ముందువరుసలో ఉన్నాయి. ఆటగాళ్ల రిటెన్షన్‌కు సంబంధించి ఫ్రాంచైజీలు తమ తుది జాబితాను నవంబర్ 15లోగా సమర్పించాల్సి ఉంటుంది.

గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్‌ను వదులుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రజత్ పాటిదార్ కెప్టెన్సీలో తొలిసారి టైటిల్‌ను ముద్దాడింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ, తమ జట్టును మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ వేలంపై దృష్టి సారించనుంది.

మరోవైపు, గత సీజన్‌లో పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ఈ వేలం కీలకంగా మారింది. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంతో చెన్నై పర్సులో భారీగా డబ్బు చేరనుంది. దీంతో కొత్త ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు సీఎస్‌కేకు మంచి అవకాశం లభించింది. ఇక రాజస్థాన్ రాయల్స్ తమ కెప్టెన్ సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా మరో జట్టుకు పంపే ఆలోచనలో ఉన్నట్లు వస్తున్న వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ జట్టు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# కాంస్యంతో సరి

## సెమీసలో భారత్ ఓటమి

### ప్రపంచ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్

గువాహటి: బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిపలో భారత షట్లర్ల జైత్రయాత్రకు తెరపడింది. సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఇండోనేసియా చేతిలో ఓటమిపాలై కాంస్యంతో సరిపెట్టుకున్నారు. శుక్రవారం జరిగిన సెమీసలో భారత్ 35-45, 21-45తో పరాజయం పాలైంది. కాంస్యానికి పరిమితమైనా.. ఈ మెగా టోర్నీలో పతకం దక్కడం భారత్‌కు ఇదే తొలిసారి కావడం విశేషం



## జక్కన్న పుట్టినరోజు కానుక.. 'బాహుబలి' మేకింగ్ వీడియోతో చిత్రబృందం సర్ప్రైజ్!



తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు 'బాహుబలి' చిత్రబృందం ఒక ప్రత్యేకమైన కానుకను అందించింది. సినిమా చిత్రీకరణ నాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తూ ఒక మేకింగ్ వీడియోను విడుదల చేసి శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.'బాహుబలి' లాంటి ఒక అద్భుతాన్ని తెరకెక్కించడానికి రాజమౌళి పడిన కష్టం, ఆయన దార్శనికత ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా, సినిమాలో కీలకమైన బిజ్జలదేవ పాత్రను తీర్చిదిద్దిన విధానాన్ని చూపించిన సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒక ప్రపంచ స్థాయి సినిమాను రూపొందించడంలో జక్కన్న చూపిన అంకితభావాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్టు చూపించింది.ఇటీవలే ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, మేకర్స్ దీనిని మళ్లీ థియేటర్లలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈసారి 'బాహుబలి' రెండు భాగాలను కలిపి ఒకే సినిమాగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో రాజమౌళి పుట్టినరోజున విడుదల చేసిన ఈ మేకింగ్ వీడియో, సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.భారతీయ సినిమా చరిత్రలోనే ఒక సంచలనంగా నిలిచిన 'బాహుబలి', ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఆల్ టైమ్ రికార్డులలో ఒకటిగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో రాజమౌళి పేరు అంతర్జాతీయ స్థాయిలో మారుమోగిపోయింది. ఇప్పుడు ఈ మేకింగ్ వీడియో పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, రీ రిలీజ్‌కు అద్భుతమైన ప్రచారంగా మారింది.

# హీరోలకు ఒక రూల్, మాకో రూలా?...

## పనివేళలపై దీపికా పదుకొణే సంచలన వ్యాఖ్యలు!



బాలీవుడ్ అగ్ర నటి దీపికా పదుకొణే ఇటీవల ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్టులైన 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ 2' నుంచి వైదొలగడంపై జరుగుతున్న చర్చకు తనదైన శైలిలో పరోక్షంగా సమాధానమిచ్చారు. చిత్ర పరిశ్రమలోని పనివేళలపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తనకు ఇబ్బందిగా అనిపించిన ఏ ప్రాజెక్టునూ అంగీకరించనని ఆమె స్పష్టం చేశారు.ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... "భారతీయ చిత్ర పరిశ్రమలో చాలా మంది హీరోలు కొన్ని సంవత్సరాలుగా రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇది ఎవరికీ తెలియని రహస్యం కాదు. వారు సోమవారం నుంచి శుక్రవారం వరకు పనిచేసి, వారాంతాల్లో పూర్తిగా సొంత పనులకు సమయం కేటాయిస్తారు. కానీ, ఈ విషయం ఎప్పుడూ పెద్ద వార్త అవ్వలేదు" అని ఆమె వివరించారు. ప్రభాస్ చిత్రాల గురించి నేరుగా ప్రస్తావించకపోయినా, పని గంటల విషయంలోనే తాను ఆ ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నట్లు ఆమె మాటలు సూచిస్తున్నాయి. "న్యాయం కోసం పోరాడినప్పుడు ఇబ్బందులు ఎదుర్కొన్నారా?" అన్న ప్రశ్నకు ఆమె స్పందిస్తూ, "ఇలాంటివి నాకు కొత్తేమీ కాదు. నా పోరాటాలు చాలా వరకు నిశ్శబ్దంగానే సాగుతాయి. గౌరవంగా ఉండాలంటే మౌనంగా పోరాడటం నేర్చుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. రెమ్యునరేషన్ కారణంగానే సినిమాల నుంచి వైదొలగారంటూ వచ్చిన వార్తలపై మాత్రం ఆమె స్పందించలేదు.ప్రస్తుతం దీపికా పదుకొణే తన తదుపరి ప్రాజెక్టులపై దృష్టి సారించారు. షారుక్ ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న ఓ చిత్రంతో పాటు, స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కలయికలో రానున్న పాన్-ఇండియా సినిమాలోనూ ఆమె నటిస్తున్నారు. ఈ భారీ చిత్రాలతో ఆమె కెరీర్ మరింత ముందుకు సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

# 'ఫంకీ' టీజర్.. విశ్వక్ మాస్ లో అనుదీప్ కితకితలు




టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. ఇప్పుడు ఫంకీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ బ్యూటీ కాయదు లోహర్ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. కామెడీ ఎంటర్టైనింగ్ చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచిన అనుదీప్ డైరెక్షన్ లో విశ్వక్ సేన్.. సినిమా చేస్తుండడంతో ఆడియన్స్ మంచి అంచనాలు పెట్టుకున్నారు. తాజాగా మేకర్స్ ఫంకీ టీజర్ ను రిలీజ్ చేయగా.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది.. చిన్నప్పుడు అమ్మ చెప్పిన మాట వినలేదు రా మను అంటూ ఫన్నీ డైలాగ్ తో టీజర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత విశ్వక్ ఎంట్రీ ఇచ్చారు. తాను చదువుకున్న స్కూల్ లోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కనిపించారు. "నేను ఇంత పెద్ద డైరెక్టర్ అవ్వడానికి కారణం ఈ స్కూల్లో చదువుకోవడం.. స్కూల్ లో చదువుకున్నాకే నాకు చదువుపై విరక్తి పుట్టింది.. అందుకే సినిమాల్లోకి వెళ్లా" అని చెబుతారు. ఆ తర్వాత పంచ్ డైలాగ్స్ తో అదరగొడతారు. నేనెక్కడినే లేకుంటే లేనట్లే.. వన్స్ వస్తే ఇక్కడే ఉంటా.. మా బావకు సినిమాలో బావ క్యారెక్టర్ ఇస్తా అనే డైలాగ్స్ ఫన్నీగా ఉన్నాయి. కామెడీ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఫంకీ.. సినీ ఇండస్ట్రీపై సెటైరికల్‌గా తెరకెక్కుతున్నట్లు టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది. అనుదీప్ దర్శకత్వంలో ఫన్ ఏ స్థాయిలో ఉంటుందో తెలిపేలా టీజర్ ఎంతో హాస్యభరితంగా, ఓ విందు భోజనంలా ఉందనే చెప్పాలి. సినిమాలో విశ్వక్ సేన్ చాలా కొత్తగా.. డైరెక్టర్ రోల్ లో కనిపించనున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. హీరోయిన్ కాయదు లోహర్ తన అందంతో కట్టిపడేశారు. టీజర్ లో భీమ్స్ సిసిరోలియో సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తనదైన నేపథ్య సంగీతంతో ప్రతి షాట్‌ను మరో స్థాయికి తీసుకెళ్లారు. దర్శకుడు అనుదీప్ మార్క్ టీజర్ లో అడుగడుగునా కనిపించింది. జాతిరత్నాలుకు మించి నవ్వులను పంచనున్నారని టీజర్ ద్వారా తెలుస్తోంది.


## గ్యాప్ ను కవర్ చేయాలనుకుంటున్న చరణ్



రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్ తో కలిసి రామ్ చరణ్ చేసిన ఆర్ఆర్ఆర్ సినిమాతో అతనికి గ్లోబల్ స్థాయిలో గుర్తింపు దక్కింది. ఆర్ఆర్ఆర్ పూర్తవగానే పెద్దగా గ్యాప్ తీసుకోకుండా వెంటనే స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ ను మొదలుపెట్టడంతో ఫ్యాన్స్ చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ఆర్ఆర్ఆర్ సినిమా కోసం చాలా సమయాన్ని కేటాయించిన చరణ్ గేమ్ ఛేంజర్ ను ఫాస్ట్ గా ఫినిష్ చేయాలనుకున్నారు. డిజప్పాయింట్ చేసిన గేమ్ ఛేంజర్ కానీ అనుకోని కారణాల వల్ల గేమ్ ఛేంజర్ సినిమా పూర్తవడానికి చాలానే టైమ్ పట్టింది. వాయిదాల మీద వాయిదాలు పడి ఆ సినిమా ఈ ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎంతో కష్టపడి, ఎన్నో ఆశలు పెట్టుకున్న గేమ్ ఛేంజర్ సినిమా తీరా రిలీజయ్యాక చరణ్ కు నిరాశే మిగిల్చింది. ఇలాంటి సినిమా కోసమా చరణ్ ఇన్నాళ్లూ కష్టపడింది అని అందరూ మాట్లాడుకున్నారు. చరణ్ ఫోకస్ మొత్తం పెద్ది పైనే! అయితే అంతా అయిపోయాక చేసేదేమీ లేక చరణ్ తన ఫోకస్ ను తర్వాతి సినిమాపైకి మార్చారు. ప్రస్తుతం రామ్ చరణ్ ఉప్పెన సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సాన దర్శకత్వంలో పెద్ది అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతుంది. జవనరి వరకు పెద్దితోనే బిజీ వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా, జనవరి నెలాఖరు వరకు చరణ్ ఈ సినిమా కోసం తన సమయాన్ని కేటాయించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పెద్ది తర్వాత చరణ్ తన నెక్ట్స్ మూవీని సుకుమార్ దర్శకత్వంలో చేయనున్న విషయం తెలిసిందే. ఆల్రెడీ చరణ్- సుకుమార్ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా, ఈ మూవీ ఫిబ్రవరిలో మొదలయ్యే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'కాంతార చాప్టర్ 1'...

## 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లోకి..!




కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'కాంతార: చాప్టర్ 1' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి రోజు నుంచే వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తాజాగా ఈ సినిమా మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. విడుదలైన కేవలం 9 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 509 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిందని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది.దసరా పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, అంచనాలకు మించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని, చిత్ర యూనిట్ ఈ భారీ వసూళ్ల వివరాలతో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. 'కాంతార' మొదటి భాగానికి ముందు జరిగిన కథాంశంతో తెరకెక్కిన ఈ ప్రీక్వెల్, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.మరోవైపు, ఈ వారాంతంలో బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల సందడి ఏమీ లేదు. దీంతో 'కాంతార: చాప్టర్ 1' చిత్రానికి థియేటర్లలో అడ్డే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సినిమా కలెక్షన్లు మరింత పెరిగి, రానున్న రోజుల్లో ఇంకెన్నో కొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613